**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 13, 2019.**

స్వంత కుటుంబ సమస్యలా సందన అర్జీలు పరిష్కరించాలి.

ఇసుక కొరత లేకుండా మరిన్ని రీచ్ లు తెరవాలి.

అక్టోబరు 2 నుండి గ్రామ సచివాలయాల ఏర్పాటు చేయాలి.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి.

రాష్ట్రంలో అమలు జరుగుచున్న స్పందన ప్రజాపరిష్కార వేదికకు వచ్చే అర్జీలను అధికారులు తమ స్వంత కుటుంబ సమస్య మాదిరి పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అధికారులకు సూచించారు. అమరావతిలోని సెక్రటరియేట్ నుండి రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలక్టర్లు, ఎస్.పి.లతో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ప్రజలు క్రమేపి హెచ్చు సంఖ్యలో హాజరౌతున్నారని మొన్న సోమవారంనాడు(5వ తేదీ) జరిగిన స్పందన కు రాష్ట్రంలో ఒక లక్షా 9 వేల మంది అర్జీదారులు హజరైయ్యారని అన్నారు. రాష్ట్రంలో స్పందన పై నిర్వహించిన ప్రజాభిప్రాయ వేదికలో 90.45 శాతం ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేసారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాల నాణ్యత కలిగి వుండాలని, సరైన కారణం లేకుండా అర్జీలు తిరస్కరించ వద్దని సి.యం. సూచించారు. జిల్లాలో స్పందన కార్యక్రమం అమలు పట్ల ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం పట్ల మరింత శ్రద్ధ చూపాలని, ఈ మేరకు మండల స్థాయి అధికారులకు అవసరమైన సూచనలను ఇవ్వాలని సి.యం.సూచించారు. ప్రజలకు సేవ చేయడం అధికారుల బాధ్యత అని ఈ మేరకు సేవా భావంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో ఇసుక సరఫరా విధానం పై ముఖ్యమంత్రి సమీక్షిస్తూ జిల్లాలో ఇసుక పంపిణీలో ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలని ప్రజలకు ఇసుకను అందుబాటులో వుంచాలని సూచించారు. నూతన ఇసుక విధానం వచ్చేంత వరకు జిల్లాలో ఇసుక కొరత లేకుండా ప్రస్తుతం పని చేస్తున్న ఇసుక రీచ్ లకు అనుగుణంగా మరిన్ని ఇసుక రీచ్ లను వినియోగంలోనికి తేవాలని అన్నారు. ప్రజా అవసరాలు కోసం రీచ్ లు వద్ద మరియు ఇతర ప్రాంతాల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసి అక్కడ నుండి పర్మిట్ ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక పంపిణీ విధానాన్ని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరిస్తూ జిల్లాలో రెగ్యులర్, డిసిల్టేషన్ మరియు ప్రయివేటు పట్టాల భూముల్లో ఇసుక రీచ్ లు వున్నాయని, ప్రస్తుతం గోదావరి వరదల మూలంగా కొన్ని ఇసుక రీచ్ లు పని చేయడం లేదని వీటిని వరద నీరు తగ్గిన వెంటనే పునరుద్ధరిస్తారని అన్నారు. అదే విధంగా జిల్లాలో నూతనంగా 14 ఇసుక రీచ్ లు, మరో 14 పట్టా భూముల్లో ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గ్రామ వాలంటీర్ల వ్యవస్థ పై ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా 2.60 లక్షల గ్రామవాలంటీర్ల నియామకం చారిత్రిక నిర్ణయమని అన్నారు. ఈ వాలంటీర్లు ఆగస్టు 15వతేదీ నుండి పని చేస్తారని, 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు వారికి కేటాయించిన 50కుటుంబాల వారితో పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో 1.36 లక్షల మంది సిబ్బందిని గ్రామ సచివాలయాల కోసం నియమిస్తున్నామని, ఈ నియామక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలోని జిల్లాలో గ్రామ సచివాలయాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి కలక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో వచ్చే ఉగాది నాటికి పేదలకు 25 లక్షల ఇళ్ళ స్థలాల పంపిణీలో భాగంగా జిల్లాలో అందుబాటులో ఉన్న స్థలాలను వెంటనే గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. దీని పై కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ళ స్థలాల పంపిణీకి ప్రైయివేట్ భూములను సేకరించే విధానంలో వాటిలో కొన్ని కమర్షియల్ ప్లాట్స్ గుర్తించాలని సూచించారు . జిల్లాలో ఇప్పటికే 2,400 ఎకరాలు గుర్తించడం జరిగిందని, వీటిని 700 ఎకరాల్లో ఇళ్ల స్థలాల పంపిణీకి సిద్ధంగా వున్నాయని సూచించారు. కోస్తా జిల్లాలో వరద ప్రభావం పై ముఖ్యమంత్రి సమీక్షిస్తూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో వరద నీరు తగ్గిన వెంటనే అంటు వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జేసి-2 జి.రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )